క్లుప్తంగా

న్యాయమూర్తికి సన్మానం

మిర్యాలగూడ టౌన్ : ఖమ్మం రోడ్డులోని కోర్టుల పనితీరును జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు రెండో అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి బి. తిరుపతి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయమూర్తికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఆయన గతంలో ఇక్కడే జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, జూనియర్ సివిల్ జడ్జి ఎ. స్వర్ణలత, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బీఎస్ఎన్ సుమభాల, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంభం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి వాకిటి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సభ్యులు కొంక వెంకన్న, మల్లేష్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులున్నారు.

‘భాస్కర్‌రావును గెలిపించుకుంటాం’

మిర్యాలగూడ టౌన్ : దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావును మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి మొండికత్తి లింగయ్య అన్నారు. శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు కొత్తపల్లి సైదులు, నరేందర్, ఎల్లయ్య, సైదులు, చంద్రమౌళి, చంద్రయ్య, లింగయ్య, మైసయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణ, ఏసు, అంజి, రవి, ఆనంద్, సుధాకర్, యాదయ్య తదితరులున్నారు.

నిత్యావసర సరుకులు అందించాలి

మిర్యాలగూడ అర్బన్ : పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకోని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14రకాల సరుకులను అందించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోతేబోయిన వరలక్ష్మి అన్నారు. శనివారం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో ఆమె మాట్లాడారు. సర్వే చేసిన అనంతరం సమగ్ర విషయాలతో సివిల్ సప్లై అధికారులకు వినతిపత్రం అందజేస్తాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కౌశల్య, మెనమ్మ, మంగమ్మ, అంజలి, అనిత, పద్మ, మాధవి, సరిత తదితరులున్నారు.

హరీష్‌రావును కలిసిన చేనేత నాయకులు



హరీష్‌రావుతో చేనేత ఐక్య వేదిక నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి, మిర్యాలగూడ శ్రీ బాలాజీ హాస్పిటల్స్ అధినేత్రి పోషం సునీత శనివారం కోకాపేటలోని మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ప్రజా ప్రయోజనాలు, చేనేత సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్, రాష్ట్ర కన్వీనర్ బూర మల్లేషం, బాలాజీ హాస్పిటల్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ గోపినాథ్ తదితరులున్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు.శనివారం దేవరకొండలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ఆరో డివిజన్ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్‌నాయక్, బుడిగ వెంకటేష్, కంబాలపల్లి ఆనంద్, వెంకటయ్య, లింగయ్య, నాగరాజు, రాహుల్, రవి పాల్గొన్నారు.

బహుజన సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

గుర్రంపోడు : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న హాలియాలో నిర్వహించే సింహగర్జన సభ పోస్టర్‌ను బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల కాన్షీరాం ఆవిష్కరించారు. బీఎస్పీ ఇప్పటికే బీసీలకు 70 సీట్లు కేటాయించిందని, చిత్తశుద్ధి ఉంటే అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 70 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేశ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, మండల శాఖ అధ్యక్షుడు కొమ్ము రమేశ్, తరి నగేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

‘చలో హైదరాబాద్’ను విజయవంతం చేయాలి

వేములపల్లి : ఎస్సీ వర్గీకరణ కోసం సెప్టెంబర్ రెండో వారంలో నిర్వహించనున్న ‘చలో హైదరాబాద్’ ను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గడుసూరి సైదులు, నాయకులు సందీప్, రవి, అనిల్, వినోద్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

హరితహారం.. తెలంగాణకు మణిహారం



హాలియా : అలీనగర్‌లో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే నోముల భగత్



దేవరకొండ : మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం.. తెలంగాణకు మణిహారం అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం దేవరకొండ ఖిల్లా ఆవరణలో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్క నాటారు. అనంతరం పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయం వద్ద ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్‌అలీ, కమిషనర్ వెంకటయ్య, మారుపాకుల సురేష్‌గౌడ్, చింతపల్లి సుభాష్‌గౌడ్, బాలునాయక్, ఎంపీడీఓ శర్మ, ఫారెస్ట్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హాలియా : కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు అలీనగర్ ప్రకృతి వనంలో ఆయన మొక్క నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సత్యం, పట్టణ అధ్యక్షుడు ముత్యాలు, కమిషనర్ వీరారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్ నాయక్, కోఆప్షన్ సభ్యులు సైదులు, సమీనా అన్వరుద్దీన్, లింగయ్య, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, సర్పంచ్ శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని నెల్లికల్లు అర్బన్‌పార్క్ పట్టణ ప్రకృతి వనంలో ఆయన అధికారులు, నాయకులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, నాయకులు రవి నాయక్, నాగయ్య, అధికారులు పాల్గొన్నారు.

చింతపల్లి : హరిత తెలంగాణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ గ్రామాల్లో మొక్కలు నాటాలని ఎంపీపీ కొండూరు భవాని, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణలు అన్నారు. శనివారం మండల పరిధిలోని వింజమూరులో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండేటికార్ లలితబాయి, వెంకట్‌రెడ్డి, మోహన్, దండేటికార్ ప్రసాద్, బిచ్యానాయక్, చందర్‌నాయక్, జంగయ్య, నర్సింహ, మురళీ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

పెద్దవూర: చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎల్. శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని చలకుర్తి గ్రామంలోని సంపదవనంలో స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చలకుర్తి జీపీ పరిధిలో 25 ఎకరాలలో సంపదవనాన్ని ఏర్పాటు చేసి 11250 వివిధ రకాల పండ్ల మొక్కలను నాటినట్లు తెలిపారు. వీటి నిర్వహణకు నాలుగేళ్లకు గాను ఉపాధి హామీ పథకం కింద రూ.44,54,060లను బడ్జెట్‌లో కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, సర్పంచ్ తుమ్మలపల్లి లలితవెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని బంగారికుంట తండాలో శనివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ కాంతి కృష్ణకాంత్, గ్రామ కార్యదర్శి రవిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, రవి, శ్రీను, రంగ స్వామి, బాల, విపి సింగ్, హరి, ముని, కళ్యాణ్ ఉన్నారు.

కొండమల్లేపల్లి : ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలని ఎంపీపీ రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం కొండమల్లేపల్లిలో ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలరాజురెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి వీరబాబు, నాయకులు సురేష్, సత్యనారాయణ, బక్కలయ్య, సురేష్, సత్యం, సాయి, శంకర్, వెంకటయ్య, వరికుప్పల పాండు పాల్గొన్నారు.

గుర్రంపోడు : కోటి వృక్షార్చనలో భాగంగా శనివారం మండలంలో 24,900 మొక్కలు నాటారు. తానేదార్‌పల్లిలో ఎంపీపీ వెంకటేశ్వర్లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మొక్కలు నాటడంలో మండలం 90 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్ , సర్పంచ్ మస్రత్ సయ్యద్ మియా, ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య పాల్గొన్నారు.



చింతపల్లి : వింజమూరులో మొక్క నాటుతున్న ఎంపీపీ, జడ్పీటీసీ



అడవిదేవులపల్లిలో..



గుర్రంపోడులో మొక్క నాటుతున్న ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు

గ్రామాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు



దుబ్బతండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని దుబ్బతండా గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.20లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మిర్యాలగూడ నియోజకవర్గానికి కావాల్సిన నిధులను తీసుకొచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇటీవల మృతిచెందిన గ్రామ సర్పంచ్ మాలోతు హరిబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో రూ.30లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో హరితహారం కింద మొక్కలను మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్‌తో కలిసి నాటారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, నాయకులు వెలిశెట్టి రామకృష్ణ, చలికంటి యాదగిరి, మట్టపల్లి సైదులుయాదవ్, చౌగాని భిక్షం, శంకర్ నాయక్, మాలోతు రవీందర్‌నాయక్, సుజాతబాలుచ బారెడ్డి అశోక్‌రెడ్డి, ఆకుమర్తి గణేష్, వెంకన్న, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కొత్త వెంకట్, బచ్చలకూరి శ్రీనివాస్, అంజయ్య, నాగరాజు, కౌన్సిలర్ సాధినేని శ్రవంతిశ్రీనివాస్, అటవీశాఖ అధికారులు, పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



మిర్యాలగూడ : తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

మిర్యాలగూడ : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్ అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలను అందించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్‌సీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, జయమ్మ, ఎండీ.ఖాజామొయిద్దిన్, భూలక్ష్మి, సైదమ్మ, మహేశ్వరి, పద్మ, శారద, నీలమ్మ, శ్రీదేవి, సుజాత, అశ్విని, జ్యోతి, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : ప్రభుత్వం ఆశ వర్కర్లకు కనీస వేతనాలను అమలు చేయాలని కోరుతూ శనివారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల తహసీల్దారు సురేష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆశ వర్కర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఆశ వర్కర్లకు పారితోషికం ఇవ్వకుండా అదనపు పనులు చేయించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళావతి, సావిత్రి, కమల, ఉషారాణి, జానకమ్మ, సాలి పద్మ, నాగలక్ష్మి, రోజాబాయ్, పద్మ, నాగమణి, చంద్రకళ, నాగలక్ష్మి, సుజాత, భాగ్యమ్మ, జయమ్మ ఉన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

పెద్దవూర : కేంద్ర ప్రభుత్వం వివిధ స్కీములలో పనిచేస్తున్న ఆశలు, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజనం, ఐకేపీ తదితర రంగాలను ప్రైవేటుపరం చేయాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కో కన్వీనర్ రామచంద్రయ్య, నాయకులు వెంకటమ్మ, సత్యమ్మ, శోభ, లక్ష్మమ్మ, పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి



నిడమనూరు : సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాస్

నిడమనూరు : వచ్చే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.శ్రీనివాస్ అధికారులకు సూచించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ మండలాల తహసీల్దార్లు, సీఐ, ఎస్ఐలతో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా చేపట్టే అంశాలను, తీసుకోవాల్సిన చర్యలను వారికి వివరించారు. నియోజకవర్గంలో ప్రతి 10–12 పోలింగ్ కేంద్రాలకు ఒక రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలన్నారు. 1400 ఓటర్ల కన్నా ఎక్కువ ఉన్న పోలింగ్ బూత్‌కు అదనంగా మరొక కొత్త బూత్‌ను ఏర్పాటు చేయడానికి ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుందన్నారు. బీఎల్ఓలు ఇంటింటి సర్వేను చేపట్టాలని, కొత్తగా నమోదు అయ్యే ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద ఫారాలు నింపేందుకు సహకరించాలని తెలిపారు. అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన వయోజనులందరూ ఓటు హక్కుకు అర్హులేనన్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ మౌలిక సౌకర్యాలు ఏర్పాటు, సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించాలన్నారు. సమీక్ష సమావేశంలో నిడమనూరు, అనుముల, త్రిపురారం, తిరుమలగిరి, పెద్దవూర, గుర్రంపూడ్ మండలాల తహసిల్దార్‌లు కృష్ణయ్య, జయశ్రీ, ప్రమీళ, యాదగిరి, దివ్యారెడ్డి, తఫీక్ అహ్మద్, హాలియా సీఐ గాంధీ నాయక్, ఎస్ఐలు గోపాల్‌రావు, శోబన్‌బాబు, సురేష్, శోభన్‌బాబు, డీటీ రషీద్, రాజిరెడ్డి, సునీత, వంశీ, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఆర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మిర్యాలగూడ అర్బన్ : ఎన్ఎస్పీలో పని చేసే ఎన్ఎంఆర్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ శనివారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావులకు ఆ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 30ఏళ్లగా ఎన్ఎస్పీ కాల్వ పరిధిలో ఎన్ఎంఆర్ లుగా పని చేస్తున్నామని అతి తక్కువ వేతనంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే విధంగా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ లు రాములు, మతిన్, మూర్తులు, బాబురావు, అమినోద్దిన్, హరిబాబు, ఎండి.నూర్ హుస్సేన్ తదితరులున్నారు.

సంస్మరణ సభ కరపత్రం ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడలో ఈనెల 29న నిర్వహించనున్న ప్రజా యుద్ధనౌక గద్దర్, సియాసత్ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీర్ అలీఖాన్‌ల సంస్మరణ సభ కరపత్రాన్ని శనివారం అమరవీరు స్థూపం వద్ద పలు ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డాక్టర్ జాడీ రాజు, కస్తూరి ప్రభాకర్, రవి, మల్లేష్‌యాదవ్, వెంకటేశ్వర్లు, లింగయ్య, శ్రీను, ఖాజాబాబా పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



నాగార్జునసాగర్ : దోబీ ఘాట్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భగత్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస పంక్షన్‌హాల్‌లో శిల్గాపురం, కొంపల్లి గ్రామాలకు చెందిన 172మందికి ఇంటి స్థలాలను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రూ.3లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగయ్య, నాయకులు పెద్దిరాజు, శ్రీనివాస్, ముత్తయ్య, బిచ్చు, కోట్యా నాయక్, దేవుడు, మల్లిఖార్జున్, శ్రీనివాస్‌రెడ్డి, బగ్గు, కాశయ్య, శ్రీను, మొగలయ్య, కోటేశ్ పాల్గొన్నారు.

హాలియా : హాలియా మున్సిపాలిటీలో రూ.2 కోట్లతో నిర్మించనున్న మోడరన్ దోబీ ఘాట్ నిర్మాణానికి ఎమ్మెల్యే నోముల భగత్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్ నాయక్, సైదులు, లింగయ్య, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, ఉన్నారు.

రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నాగార్జునసాగర్ : రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. నందికొండ మున్సిపాలిటీలో రూ.2కోట్లతో నిర్మించనున్న మోడరన్ దోబీ ఘాట్‌కు శనివారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. రజకులకు 250యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం హిల్‌కాలనీ నెహ్రూ పార్కులో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పైలాన్ ఫిల్లర్ నుంచి బైపాస్ వరకు రూ.8.5 కోట్లతో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్, రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూషశరత్‌రెడ్డి, జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, కమిషనర్ వీరారెడ్డి, నాయకులు బ్రహ్మారెడ్డి, రఘువీర్, సత్యనారాయణ, కృష్ణయ్య, రాహుల్, రమేష్‌జీ, ఊర శ్రీను, చంద్రమౌళి, శ్రీకర్, పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నిడమనూరు : మండలంలోని నారమ్మగూడెంలో ఇటీవల మృతి చెందిన కసిరెడ్డి సైదిరెడ్డి కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, రవి, సైదులు, జాల పాపయ్య, బాలరాజు, సత్యనారాయణ రెడ్డి, సైదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్



గుర్రంపోడు : ఉట్లపల్లిలో స్కూల్ బ్యాగులను అందజేస్తున్న పాండురంగారెడ్డి

గుర్రంపోడు : నిరుపేదలకు సాయం చేయడంలో బుసిరెడ్డి ఫౌండేషన్ మొదటి వరుసలో ఉంటుందని ఆ సంస్థ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుర్రంపోడు, ఉట్లపల్లి, చామలేడు, కొప్పోలు, నడికూడ గ్రామాల్లో జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు 470 మందికి స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. గ్రామస్తులకు పండ్ల మొక్కలు, జూట్ బ్యాగులు పంపిణీ చేసి మా ట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు షేక్ షాహిన్ మదార్ షా, తిరుగుడు జ్యోతి లింగారెడ్డి, ఎంపీటీసీ కళ్యాణ్, జానయ్య, హెచ్‌ఎంలు కె. రాములు, శ్రీనయాచారి, విజయలక్ష్మి, పాండరయ్య, పర్విన్‌సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డుకు చెందిన కంచోజు జానకి రాములు మాతృమూర్తి కంచోజు సరసమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. మానవ సేవే మాధవ సేవా అనే నినాదంతో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి శనివారం పట్టణంలోని బాధిత నివాసానికి వెళ్లి మృతురాలు కుటుంబ సభ్యులకు రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, పెద్దవూర ఉప సర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, తిరుమలనాథ ఆలయ చైర్మన్ బుర్రి రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



కొండమల్లేపల్లి : మాట్లాడుతున్న ప్రభు మోహన్

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కర్ణాటక మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభు మోహన్ అన్నారు. శనివారం బీజేపీ నియోజకవర్గ ప్రవాస్ యోజనలో భాగంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని సంస్థాగతంగా సిద్ధం చేయాలని, పోలింగ్ బూత్‌ల వారీగా పార్టీని పటిష్టపర్చాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు బొడిగె సాంభశివగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, అంకూరి నర్సింహ, ఏటి.కృష్ణ, పేర్ల జితేదర్, పాక నగేశ్, బోడ కృష్ణ, చిలువేరు ఎధర్, బాబులాల్, తారయ్య, ఎర్ర వెంకటేశ్వర్లు, యాదగిరి, రమావత్ విజయ, రమావత్ లక్ష్మణ్, బొడ్డుపల్లి శ్రీను, రవి, ఆంజనేయులు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రభుచౌహాన్ ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా శనివారం దేవరకొండ మండలం బొడ్డుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాధారణ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పబ్బు సైదులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ, అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ మల్లేష్‌నాయక్, రాము నాయక్, బాలనారి, భిక్షపతి, సైదులు ఉన్నారు.

మదర్ థెరిస్సాకు నివాళి



మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్‌వీటీ, తదితరులు

దేవరకొండ : మదర్ థెరిస్సా 113వ జయంతిని శనివారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటీ మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. నేటి యువత మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఆమె చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాపోలు నిరంజన్, ఉమామహేశ్వర్, అమర్, భాస్కర్, వైఎస్ కరుణాకర్, సురేష్ పాల్గొన్నారు.

బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

వేములపల్లి : మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన నెమ్మాది సతీష్‌నాగమ్మలకు చెందిన పూరి గుడిసె ఇటీవల ప్రమాదవశాత్తు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేష్‌గౌడ్ దగ్ధమైన ఇంటిని పరిశీలించి బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే దంపతుల ఇల్లు దగ్ధంకావడం బాధాకరమన్నారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయంతో పాటు పక్కా ఇంటిని నిర్మించేలా తనవంతుగా కృషి చేస్తానన్నారు. బాధితులు ఆధైర్య పడవద్దని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నాయకులు రాజగోపాల్‌రావు, వేణు, సైదిరెడ్డి, నాగరాజు, ఉన్నారు.

నేడు ఆర్యవైశ్య సంఘం సమావేశం

హాలియా : పట్టణంలోని చైతన్య ఫంక్షన్ హాల్ ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైశ్యుల ఆత్మగౌరం.. హక్కు సాధన చర్చా గోష్టి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అనుముల మండల అధ్యక్షుడు వీరమల్ల కృష్ణయ్య పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య సంఘం నేతలతో కలిసి ఆయన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్యవైశ్య సంఘం నియోజకవర్గ సమావేశానికి వైశ్య వికాస వేదిక చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు మిట్టపల్లి వాసులు, లింగయ్య, శేఖర్, గణేష్, ఈదయ్య, శ్రీనివాస్, వెంకన్న, రాంబాబు, శోభన్‌బాబు ఉన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



ఓటరు జాబితాను పరిశీలిస్తున్న తహసీల్దార్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటరు నమోదుపై ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్‌ను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆదివారం కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఏఎస్ఓ రవినాయక్, బీఎల్ఓలు తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ టౌన్ : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ హరిబాబు సూచించారు. శనివారం పట్టణంలోని బకల్‌వాడీ పాఠశాలలో 4, మండలంలోని వెంకటాద్రిపాలెం 2, జంకుతండలో 2 పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం పోలింగ్ కేంద్రంలో అన్ని రకాల వసతులతో పాటు పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులో ఉన్న ఓటరు జాబితాను పరిశీలించి వివరాలను బీఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలి



మిర్యాలగూడ : దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : అర్హులైన పేదలదరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ శనివారం దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట యూత్ కాంగ్రెస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ధనావత్ సిద్దునాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బంటు కిరణ్, జనార్ధన్‌నాయక్, నాగునాయక్, మంగ్తా నాయక్, మోహన్‌నాయక్, కోటయ్య, ఓర్సు వెంకటేశ్వర్లు, రవినాయక్, రాంబాబునాయక్, మల్లయ్య, మున్నానాయక్, కోటిరెడ్డి, కిషన్‌నాయక్, మహేష్‌నాయక్, వంశీ, రఘు, తరుణ్‌నాయక్, రాకేష్‌నాయక్, మధు, శ్రీను, సతీష్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలోని ప్రతి ఒక్క అర్హులకు గృహలక్ష్మీ పథకాన్ని వర్తింపజేయాలని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. శనివారం కాంగ్రెస్ నాయకులతో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, కృపయ్య, వెంకట్‌రెడ్డి,పాల్గొన్నారు.